



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :117 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం 22 ఫిబ్రవరి 2026


# ప్రజలకు మెరుగైన జీవనం అందిస్తాం

**పల్నాడు జిల్లా వినుకొండలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి**

**ఘన వ్యర్థాల సేకరణ కోసం స్వచ్ఛ రథాన్ని, ఈ-ఆటోలను ప్రారంభించిన చంద్రబాబు**

**సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించామని ఉద్ఘాటన**


**561 స్వయం సహాయక సంఘాలకు రూ. 100.14 కోట్ల చెక్కు అందజేత**

సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఏ రాష్ట్రం కూడా ఏపీకి దరిదాపుల్లో లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాము ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ రథాన్ని', ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.

**దేశంలోనే ఏపీ అగ్రగామి**

ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలో ఏ రాష్ట్రమూ ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం. మొదటి తారీఖునే పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నాను. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఆర్థిక సాయం అందిస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం" అని వివరించారు.

2




## గౌతమ్ రెడ్డిని స్మరించుకున్న జగన్

మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి నేడు. ఈ సందర్భంగా తన స్నేహితుడు గౌతమ్ రెడ్డిని వైసీపీ అధినేత జగన్ స్మరించుకున్నారు. ఎక్స్ వేదికగా భోవోద్వేగంతో కూడిన పోస్టును పెట్టారు. మన స్నేహాన్ని, జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపారు. ఒక స్నేహితుడిగా, సోదరుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతావని ట్వీట్ లో పేర్కొన్నారు. గౌతమ్ రెడ్డితో జగన్ ఎంతో సన్నిహితంగా ఉండేవారనే విషయం తెలిసిందే. 2022 ఫిబ్రవరి 21న గౌతమ్ రెడ్డి మృతి చెందారు. గుండెపోటుకు గురైన ఆయన హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఐసీయూలో దాదాపు 90 నిమిషాల పాటు వైద్యులు అత్యవసర చికిత్సలు చేసినప్పటికీ ఆయన ప్రాణాలు దక్కలేదు.





## అందరి కృషి వల్ల తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకుంది

2

పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని తెలిపిన రేవంత్ రెడ్డి

నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానన్న ముఖ్యమంత్రి

## 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు..

**నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు**

పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలీకన్ఫరెన్స్

క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచన

జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల

2





## ఏఐసీసీ అంటే 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్': - బండి సంజయ్

2

**-ఏఐసీసీకి కొత్త అర్థం చెప్పిన బండి సంజయ్**

-కాంగ్రెస్ ఒక కుటుంబం నడిపే మోసపూరిత కంపెనీ అని విమర్శ

-నటన నేర్చుకున్నాకే సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చారని ఆరోపణ

-అవినీతి కేసుల్లో ఉన్నవారు నీతులు చెప్పడం హాస్యాస్పదం అన్న సంజయ్

-తమది అందరి అభివృద్ధి విధానమని, కాంగ్రెస్‌ది బుజ్జగింపుల రాజకీయమని వ్యాఖ్య

## నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే - అమిత్ షా

అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు

దేశం నుంచి తొలగిస్తామన్న అమిత్ షా

అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని

రాహుల్ గాంధీ చెప్పారన్న అమిత్ షా

కానీ కాంగ్రెస్‌కు వారే ఓటు బ్యాంకు కాబట్టి పంపించలేరని విమర్శ



## ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...

### న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

-ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం

-సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' స్ఫూర్తితో డిక్లరేషన్ రూపకల్పన-ఏడు కీలక స్తంభాల ఆధారంగా ఏఐపై అంతర్జాతీయ సహకారానికి పిలుపు

-ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించాలని తీర్మానం

2



# ప్రజలకు మెరుగైన జీవనం అందిస్తాం

మహిళా సాధికారత, ప్రజల భాగస్వామ్యం

మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. “స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వారు ఈ పథకాన్ని చక్కగా వినియోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. లక్ష మంది మహిళలను ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దుతున్నాం“ అని పేర్కొన్నారు. పీ4 కార్యక్రమం కింద ఇప్పటివరకు 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నామని, వారికి మార్గనిర్దేశం చేసేందుకు లక్ష మంది మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 561 స్వయం సహాయక సంఘాలకు రూ.100.14 కోట్ల చెక్కును అందించారు.

టెక్నాలజీతో సుపరిపాలన

పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగానికి పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. “దేశంలో ఏ రాష్ట్రం కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందించడం లేదు. త్వరలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో శిక్షణ ఇచ్చేందుకు ఏఐ ట్యూటర్‌ను తీసుకువస్తున్నాం. ఇటీవల బిల్ గేట్స్ కూడా రాష్ట్రానికి వచ్చి రైతులు టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆనందం వ్యక్తం చేశారు“ అని గుర్తుచేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు.

ఆరోగ్యానికి భరోసా, వ్యవసాయానికి చేయూత

ప్రజల ఆరోగ్యం కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నామని, పేద కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని ప్రవేశపెట్టి సాగును సులభతరం చేస్తామన్నారు. రైతులు పండించే పంటలకు మార్కెట్ ధర అందేలా, సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ఆలోచన ఉందన్నారు.

స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా పటిష్ట చర్యలు

స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే ‘స్వచ్ఛాంధ్ర‘ లక్ష్యమని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా సాగుతోందన్నారు. “గత పాలకులు వదిలేసిన 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే బృహత్తర కార్యక్రమం చేపట్టాం. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ పూర్తి చేస్తాం“ అని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, దీనివల్ల పశువులు, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని వివరించారు.

చెత్త నుంచి సంపద.. మారాల్సిన తీరు

చెత్తను సంపదగా మార్చే ప్రక్రియను ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. “విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రితో పాటు మరో 5 ప్లాంట్లు త్వరలో ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 4 లక్షలకు పైగా కుటుంబాలు హోం కంపోస్టింగ్ ద్వారా ఎరువు తయారు చేసుకుంటున్నాయి“ అని ప్రశంసించారు. చెత్త నిర్వహణలో జపాన్ పౌరుల తరహాలో మన ఆలోచనా తీరు మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## అందరి కృషి వల్ల తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకుంది

తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో కూడా కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని, నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానని గుర్తుచేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదని వెల్లడించారు. మనలో మనం కొట్టుకుంటే పార్టీలో కష్టపడి పనిచేసే లక్షలాది మంది కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అందరి కృషి వల్లే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదని అన్నారు.

డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పార్టీలో అందరి పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. పార్టీ కోసం శ్రమించే వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మెరిట్ ప్రకారమే పార్టీలో అవకాశాలు వస్తాయన్నారు.డీసీసీ పదవి ఎంతో విలువైనదని, దీనిని ఏమాత్రం దుర్వినియోగం చేసుకోవద్దని హితవు పలికారు. మంచి ప్రతిభ కనబరిస్తే ఆ తర్వాత ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కూడా కావొచ్చని అన్నారు. నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారని అన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం వేల కోట్ల రూపాయలను ఆ రోజుల్లోనే త్యాగం చేశారని, జవహర్ లాల్ నెహ్రూ జైల్లో ఉన్నారని తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.

## 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు..

జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.

రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

## ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) రంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి భారత్ కీలక ముందడుగు వేసింది. న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా ‘ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026‘ శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో ‘న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్‘ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది.‘సర్వజన హితాయ, సర్వజన సుఖాయ‘ (అందరి సంక్షేమం, అందరి ఆనందం) అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది. “వసుధైవ కుటుంబకం“ (ప్రపంచమంతా ఒకే కుటుంబం) అనే భావనతో, అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది.

అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొనిపోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు.

ఈ డిక్లరేషన్ ఏడు కీలక స్తంభాల ఆధారంగా రూపొందింది.

1. ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ
2. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు
3. సురక్షితమైన, విశ్వసనీయమైన ఏఐ
4. శాస్త్రీయ ప్రగతికి ఏఐ
5. సామాజిక సాధికారతకు ఏఐ లభ్యత
6. మానవ వనరుల అభివృద్ధి
7. స్థిరమైన, సమర్థవంతమైన, వినూత్నమైన ఏఐ వ్యవస్థలు

“ఏఐని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే పటిష్టమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, అందరికీ అందుబాటులో ఉండే అర్థవంతమైన కనెక్టివిటీ అత్యంత అవసరం“ అని ఈ డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఓపెన్ సోర్స్, ఇంధన సామర్థ్యం గల ఏఐ మౌలిక సదుపాయాల అవసరాన్ని కూడా ఇది హైలైట్ చేసింది.

‘చార్టర్ ఫర్ ది డెమొక్రాటిక్ డిఫ్యూజన్ ఆఫ్ ఏఐ‘ అనే స్వచ్ఛంద, నిర్బంధం లేని ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇది జాతీయ చట్టాలను గౌరవిస్తూనే, ఏఐ వనరులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి, స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది.

శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి, పాలన, ప్రభుత్వ సేవల వంటి రంగాల్లో ఏఐ పాత్రను విస్తరించాలని డిక్లరేషన్ పిలుపునిచ్చింది. సురక్షితమైన, నమ్మకమైన ఏఐ వ్యవస్థలను నిర్మించడం ద్వారానే ప్రజల్లో విశ్వాసం పెరిగి, దాని పూర్తి ప్రయోజనాలను పొందగలమని పేర్కొంది. ఈ సమ్మిట్ ద్వారా ఏర్పడిన ఏకాభిప్రాయం, భవిష్యత్తులో ఏఐని మానవాళి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారానికి మార్గం సుగమం చేస్తుందని సభ్య దేశాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

### నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా

## ఏరివేయడం సాధ్యమే:

నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని కామ్‌రూప్‌లో పోలీస్ శాఖ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ వలసదారులను కేవలం ఓటరు జాబితా నుంచి మాత్రమే కాదని, దేశం నుంచి కూడా తొలగిస్తామని అన్నారు.చొరబాటుదారులు ఆక్రమించిన స్థలాల నుంచి వారిని తరిమికొడితే మరోచోట నివాసం ఏర్పరుచుకునే అవకాశం ఉందని, కాబట్టి వారిని దేశం నుంచే పంపించివేయాలని అన్నారు. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. వారు చెప్పిన మాటలు విశ్వసించవద్దని, ఎందుకంటే వారికి చొరబాటుదారులే ఓటు బ్యాంకు కాబట్టి వారిని పంపించలేరని అన్నారు.చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు అసోంకు ముప్పుగా పరిణమించాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి వస్తే కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఐదేళ్ల కాలంలో అసోంను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## ఏఐసీసీ అంటే ‘యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్‘:

కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏఐసీసీ అంటే ‘ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ‘ కాదని, ‘యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్‘ అని ఆయన కొత్త నిర్వచనం ఇచ్చారు. ఢిల్లీ నుంచి తెలంగాణ వరకు కాంగ్రెస్ నేతలకు ప్రజలకు సేవ చేయడంపై కాకుండా, నటించడంపైనే శిక్షణ ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన 420 హామీలను అమలు చేసినట్లు, తీవ్రమైన భావోద్వేగంతో ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు నటిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న డీసీసీ శిక్షణా తరగతులు పాలనపై సమీక్షల్లా కాకుండా, నటన నేర్పే వర్క్‌షాప్‌ల వలే ఉన్నాయని బండి సంజయ్ విమర్శించారు. నిజంగా ప్రజలకు సేవ చేసి ఉంటే ఈ రిహార్సల్స్ అవసరం ఉండేది కాదని, మార్పును ప్రజలే నేరుగా గమనించేవారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్క్రిప్ట్ ఎప్పుడూ ఒకేలా ఉంటుందని, అందులో గాంధీ కుటుంబమే హీరో అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఒకే కుటుంబం యాజమాన్యంలో నడిచే షెల్ కంపెనీగా మారిపోయిందని ఆయన ఆరోపించారు. త్యాగాల గురించి మాట్లాడే ఈ మోసపూరిత కంపెనీ, నిజాయతీ గురించి దొంగలు నీతులు చెప్పినట్లుగా ఉందని అన్నారు. ఆ పార్టీ యజమానులు అవినీతి కేసులు, చట్టపరమైన విచారణలను ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో కాంగ్రెస్, గాంధీ కుటుంబంపై భిన్నంగా మాట్లాడారని, కానీ కాంగ్రెస్ యాక్టింగ్ క్లాసుల్లో చేరిన తర్వాత ఆయన కూడా మాట మార్చారని సంజయ్ విమర్శించారు. ఇప్పుడు గాంధీ కుటుంబమే త్యాగాలు చేసిందంటూ పాత పాటే పాడుతున్నారని అన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి, న్యాయవ్యవస్థను బలహీనపరిచిన కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. లక్షలాది మంది భారతీయుల త్యాగాలను విస్మరించి, స్వాతంత్ర్య పోరాటానికి ఒకే కుటుంబం రాయల్టీ క్లెయిమ్ చేస్తోందని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాలు ఏటీఎం యంత్రాల్లా కనిపిస్తాయని, కానీ బీజేపీకి మాత్రం అవి అభివృద్ధి యంత్రాలుగా కనిపిస్తాయని బండి సంజయ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ‘సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్‘ అనే నిబద్ధతతో పాలన సాగుతోందని తెలిపారు. అందరి కోసం అభివృద్ధి, ఎవరికీ బుజ్జగింపులు ఉండవన్నదే తమ విధానమని ఆయన స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ ‘ఇండియా AI సమిట్’ వేదికపై కాంగ్రెస్ కార్యకర్తల అరాచకం దేశ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రపై ధ్వజం::

### -బిజెపి కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్



కావలి,

శుక్రవారం రోజున దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ‘ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్‘ లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రదర్శించిన తీరు అత్యంత హేయమైనది మరియు గర్హనీయం. ప్రపంచ దేశాల టెక్ దిగ్గజాలు, పెట్టుబడిదారులు చూస్తుండగా, చొక్కాలు విప్పి కాంగ్రెస్ శ్రేణులు చేసిన రచ్చ కేవలం భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకం కాదు, అది దేశ గౌరవానికి వ్యతిరేకం.

ప్రపంచం మొత్తం భారతదేశాన్ని ‘టెక్ హబ్‘గా గుర్తిస్తూ ఇక్కడికి వస్తుంటే, ఇక్కడి ప్రతిపక్షం మాత్రం విదేశీ ప్రతినిధుల ముందు దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుంది . కాంగ్రెస్ పార్టీకి దేశాభివృద్ధి కంటే రాజకీయాలే ముఖ్యం అనడానికి నిన్న జరిగిన సంఘటన ఒక నిదర్శనం.

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ద్వారా దేశ భవిష్యత్తును మారుస్తుంటే, కాంగ్రెస్ మాత్రం ‘ూత్ఱ-×అఽఋ‘ ధోరణితో అభివృద్ధికి అడ్డుపడుతోంది. నిరసన తెలపడానికి ప్రజాస్వామ్యంలో ఎన్నో మార్గాలు ఉన్నాయి కానీ, ఒక అంతర్జాతీయ సదస్సులో అర్ధనగ్న ప్రదర్శనలు చేయడం కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలకు పరాకాష్ట. నిన్న ఢిల్లీలో జరిగిన సంఘటనకు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి,ఈ అనాగరిక చర్యకు మీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే బాధ్యులు. దీనిపై దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఏం సందేశం ఇస్తుందని ప్రశ్నిస్తున్నాం.తక్షణమే దేశానికి క్షమాపణ చెప్పాలి.భారతదేశం తల ఎత్తుకుంటున్న ప్రతిసారీ, కాంగ్రెస్ దాన్ని కిందికి లాగాలని ప్రయత్నిస్తోంది. భారత ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థికంగా,సాంకేతికంగా ఎదగడాన్ని ఏ శక్తీ ఆపలేదు. ఇలాంటి చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు, తగిన సమయంలో గుణపాఠం చెబుతారు.

# దైవాన్ని రాజకీయాంశంగా వాడుకోవడం మహాపాపం.. దుర్మార్గం : ప్రత్తిపాటి

- శ్రీవారిని రాజకీయాలకు వాడుకున్నవారిని కాలం ఎలా శిక్షించిందో చరిత్రచూస్తే తెలుస్తుంది. - మండలిలో తమకున్న బలంతో వైసీపీ కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టిస్తోంది.

-పెద్దల సభలో వైసీపీ సభ్యుల మహాపచారానికి ప్రాయశ్చిత్తంగా పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన శుద్ధి.. సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.







విజేత చిలకలూరిపేట

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని తమ రాజకీయ ఆయుధంగా... అంశంగా వాడుకోవాలనే ఆలోచన వైసీపీకి రావడం మహాపాపం.. దుర్మార్గమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.

శాసనసమండలిలో శుక్రవారం వైసీపీ సభ్యులు చేసిన మహాపచారానికి ప్రాయశ్చితంగా శనివారం పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చేపట్టిన శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. కూటమినాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేసిన అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. శ్రీవారిని రాజకీయాలకు వాడుకున్నవారిని కాలం ఎలా శిక్షించిందో చరిత్రలో చూశాం..హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీయాలన్న కుట్ర రాజకీయాల్లో భాగంగానే వైసీపీ నిన్న మండలిలో అలా వ్యవహరించిందన్న ప్రత్తిపాటి.. తిరుమల లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించిన అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగకూడదు. ఆ అంశం ప్రజల్లోకి వెళ్లకూడదన్న కుతంత్రంతోనే వైసీపీ దేవునితో రాజకీయాలు చేస్తోందన్నారు. మండలిలో తమకు బలం ఉందనే కల్తీనెయ్యి అంశాన్ని వైసీపీ పక్కదారి పట్టిస్తోందన్నారు. తమ రాజకీయ ప్రయోజనాలకోసమే సంబంధం లేని హెరిటేజ్ సంస్థను వైసీపీ తెరపైకి తెచ్చిందన్నారు. కేవలం రాజకీయంగా లబ్ధి పొందాలన్న దురాలోచనతోనే వైసీపీ శ్రీవారి ఫోటోలతో పెద్దలసభలో క్షమించరాని పాపానికి ఒడిగట్టిందన్నారు. తనతో రాజకీయాలు చేసేవారిని.. చేసినవారిని శ్రీవారు ఎలా శిక్షించారో కాలమే సమాధానం చెప్పిందని, చరిత్రలోని సంఘటనలే అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

వైసీపీ సభ్యుల తీరును ఉపేక్షిస్తే.. దేవుడు కూడా క్షమించడు

దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయంగా ప్రయోజనం పొందాలనే దుర్మార్గపు ఆలోచనలకు ఇకనైనా వైసీపీ ఫుల్ స్టాప్ పెట్టాలని, హెరిటేజ్ సంస్థపై రాజకీయ విమర్శలు మానుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడాల్సిన భాధ్యత కూటమిప్రభుత్వంపై ఉందని, దానిలో భాగంగా మండలి అంశాన్ని సీరియస్ గా తీసుకుందని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ సభ్యుల తీరును ఉపేక్షిస్తే.. దేవుడు కూడా క్షమించడన్నారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అమరా రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, టీడీపీ నాయకులు చెవూరి కృష్ణమూర్తి, కొలిశెట్టి రంగా, కనమర్లపూడి రమేష్, అర్వపల్లి వీరాంజీ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అక్షర విజేత దేవరపల్లి '



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తంగేళ్ల మునేశ్వరరావు అన్నారు తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో స్వచ్ఛ రథం ప్రారంభించిన తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు. మునేశ్వరరావు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వాడేసిన పాత ప్లాస్టిక్ వస్తువు లు. తదితర సామాగ్రిని నిల్వ ఉంచి. స్వచ్ఛ రథం నిర్వాహకులకు అందజేయాలని వారు దానికి విలువ కట్టి బదులుగా కొన్ని గృహ ఉపయోగ వస్తువులు ఇవ్వడం జరిగుతుంది కావున ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా గ్రామాలు పరిశుభ్రంగాశుభ్రంగా ఉండేలా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలియజేశారు. అనంతరం వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సుంకర దుర్గారావు. సొసైటీ చైర్మన్ ఉప్పులూరి నోమేంద్ర రామారావు.. పట్టణ టిడిపి అధ్యక్షుడు నందిగం శ్రీధర్ కే నరేంద్ర. జనసేన పార్టీ నాయకులు కంబాల సత్తిబాబు జాజిమొగ్గలా సత్యనారాయణ. పసుపులేటి శివ నాగ ప్రసాద్. వార్డు మెంబర్లు తంగేళ్ల సుబ్రహ్మణ్యం. కరుటూరి బాలాజీ . దేవరపల్లి ఇన్చార్జి కార్యదర్శి రాజారావు. పంచాయతీ గుమస్తా ప్రసాదు. సచివాలయ ఉద్యోగులు. సిబ్బంది. తెలుగుదేశం. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహితంగా తాడేపల్లిగూడెం

### -మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు

విజేత, (తాడేపల్లిగూడెం పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు పౌరులందరూ నడుం బిగించాలని తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కమిషనర్ శ్రీ ఎం.ఏసుబాబు పిలుపునిచ్చా రు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో భారీ అవగాహన ర్యాలీన నిర్వహించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల జీవజాలానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవక నీటి వనరులను కలుషితం చేయడమే కాకుండా, వాటిని తగలబెట్టడం ద్వారా వెలువడే విషవాయువులు వాయు కాలుష్యానికి కారణమవుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా కాగితం, జనపనార, మట్టి వెదురుతో తయారైన సహజ సిద్ధమైన వస్తువులను వాడాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా బట్ట సంచులను వెంట తీసుకెళ్లాలని కోరారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంట్లో ఉత్పన్నమయ్యే చెత్తను తడి చెత్త పొడి చెత్తగా ముందే వేరు చేసి, మీ ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. స్వచ్ఛ తాడేపల్లిగూడెం లక్ష్యంగా సాగుతున్న ఈ పోరాటంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా ప్రతినిధులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.




## జీలుగుమిల్లి సమీపంలో బైక్ రైడర్లకు రోడ్డు భద్రతా అవగాహన

### పోలవరం డిఎస్పి ఎం.వెంకటేశ్వరరావు జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్

విజేత జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహన దారుల కోసం రోడ్డు భద్రతా కార్యక్రమం నిర్వహించారు. పోలవరం డిఎస్పీ శ్రీ ఎం. వెంకటేశ్వరరావు , జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ మోటార్ సైకిల్ రైడర్ల కు హెల్మెట్ తప్పనిసరి నాణ్యమైన హెల్మెట్ కొని ప్రతి ప్రయాణంలో ధరించండి మంచిదని సూచించారుప్రమాద సమయం లో ప్రాణాలు కాపాడు తుంది . వేగ పరిమితి పాటించండి పాటించడం ద్వారారోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని సూచించారు. మద్యం తాగి బైక్ డ్రైవ్ చేయడం ద్వారా ప్రమాదాలకు కారణమవుతుంది అని మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించండి.స్థానిక ప్రజలు, బైక్ రైడర్ చాలా సానుకూలంగా స్పందించి, నియమాలు పాటిస్తాము అని హామీ ఇచ్చారు.డిఎస్పీ సందేశం ప్రజల ప్రాణ రక్షణే మా ప్రధాన లక్ష్యం. అందరూ బాధ్యత గా ఉంది , సురక్షిత సమాజాన్ని నిర్మిద్దాం

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమంలో భాగంగా తాటియాకులగూడెం నూతన చెత్త సేకరణ వాహనం

### నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



విజేత జీలుగుమిల్లి పోలవరం నియోజకవర్గంలో స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం తాటియాకులగూడెం సచివాలయానికి కేటాయించిన నూతన చెత్త సేకరణ వాహనాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ఆయన తండ్రి చిర్రి కృష్ణయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ద్వారా గ్రామాల్లో వ్యాధులు నివారించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంతో ప్రతి గ్రామానికి అవసరమైన వనరులు సమకూర్చుతూ శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.తాటియాకులగూడెం పంచాయతీ ప్రజలు ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకొని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సచివాలయం ద్వారా నిర్వహించే సేకరణ విధానానికి సహకరించాలని కోరారు. గ్రామాల్లో శాశ్వత శుభ్రత కోసం పంచాయతీ సిబ్బంది క్రమం తప్పకుండా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పంచాయతీ కార్యదర్శి, చెత్త సేకరణ సిబ్బంది, కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళకలం రేపుతున్న గోనె సంచిలో నవజాత శిశువు

విజేత విశాఖ బ్యూరో::గోనె సంచిలో నవజాత శిశువు లభ్యం కావడం తొ విశాఖ లొ కళకలం



నెలకొంది,విశాఖ కేజీహెచ్ లొ పర్యవేక్షణ అధికారి చాంబర్ కు అతి సమీపంలో మృతి చెందిన నవజాత శిశువు గోనె సంచిలో లభ్యం కావడం తొ ఆసుపత్రి వర్గాలు ఆందోళన చెందారు, దుర్వాసన రావడంతో గుర్తించిన ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఒకటవ పట్టణ పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు.

## శ్రీ భూలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు. జీలుగుమిల్లి ఎస్ ఐ క్రాంతికుమార్



విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో వెలసిన శ్రీ భూలక్ష్మి అమ్మవారిని పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు దర్శించుకున్నారు. శనివారం భూలక్ష్మి అమ్మవారి ఆలయానికి చేరుకోగా ఆలయ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అర్చకులు జఠావల్లభుల త్రినాధ మూర్తి శర్మ, జఠావల్లభుల రవికుమార్ శర్మ, ప్రత్యేక అర్చన పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ ఉత్సవాలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మహిమగల అమ్మ శ్రీ భూలక్ష్మి దేవి అమ్మవారిని దర్శించుకుంటే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఈ ఐదు రోజులు ఉత్సవాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా కమిటీ వారు తగిన జాగ్రత్తలు పాటించాలని భక్తులు వేలాదిగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు. ఆలయ కమిటీ వారు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. డీఎస్పీ వెంట సిఐ బాల సురేష్ బాబు ఎస్ఐ వి. క్రాంత్ కుమార్ సిబ్బంది ఉన్నారు. కమిటీ వారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డి న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



విజేత చిలకలూరిపేట:

పట్టణంలోని డి న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండిధూళిపాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్ తన కార్యాలయంలో ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజ హితం కోసం వార్తలను అందిస్తున్న డి న్యూస్ ఛానల్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఛానల్ ప్రతినిధులు మరియు ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రేపల్లెలో 26న జాబ్ మేళా- ఇన్చార్జి జిల్లా కలెక్టర్ భావన

రేపల్లె

ఈనెల 26వ తేదీన రేపల్లి పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జాబ్ మేళా గోడపత్రికను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ భావన విశిష్ట శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ జాబ్ మేళా సమాచారాన్ని ప్రతి ఒక్కరు ఇతరులకు కూడా తెలియజేసి వారు కూడా ఉపాధి పొందేలా చూడాలని కలెక్టర్ సూచించారు

# వైసిపి నాయకులు క్షమాపణ చెప్పాలి-కూటమి నేతల డిమాండ్

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తిరుమల వెంకటేశ్వర స్వామి పట్ల అపచారం చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని జనసేన,టిడిపి బిజెపి కూటమి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కూటమి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ చేసి, అపచారం చేసికూడా అడ్డగోలుగా మాట్లాడటం క్షమార్హం కాదన్నారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు మరో పెద్ద అపచారం చేశారన్నారు. శాసనమండలిలో పవిత్రమైన శ్రీవేంకటేశ్వరుని చిత్రపటాన్ని వేళాకోళం చేస్తూ ప్రదర్శించి హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని విమర్శించారు. వైసిపి తరపున ఎన్నికైన శాసనసభ్యులు శాసనసభకు రాకుండా, ప్రజా సమస్యలను చర్చించకుండా, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని, తిరుపతి మెట్లు కడిగి, భక్తులకు క్షమాపణ చెప్పాలని హితవు పలికారు. అలా చేయని పక్షంలో వైసిపిని ప్రజలు బహిష్కరించాలని కోరారు. మీడియా సమావేశంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి,పెంటపాడు మండల జనసేన అధ్యక్షుడు పుల్లా బాబి, పెంటపాడు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి, చాపల రమేష్ ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్, జెపి జిల్లా అధికార ప్రతినిధి నరిసే సోమేశ్వర రావు,పెంటపాడు మండలం టిడిపి అధ్యక్షుడు



కిలపర్తి వెంకటరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు,తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు వాడపల్లి సుబ్బరాజు, జనసేన అధికార ప్రతినిధి సజా సుబ్బు, భారతీయ జనతా పార్టీ, పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీను, పట్నాల రాంపండు, మాట్లాడారు.

# విద్యార్థులు చదవుతో పాటు..ఆటల్లోనూ రాణించాలి : ప్రత్తిపాటి

**- నారా లోకేశ్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అన్ని వసతులు, సౌకర్యాలు వేగంగా సమకూరుతున్నాయి**

**- శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకోసం రూ.5 లక్షలతో సిద్ధం చేసిన ఆటస్థలాన్ని లాంచనంగా ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

విజేత చిలకలూరిపేట

నియోజకవర్గంలోనే అత్యధిక విద్యార్థులున్న శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం అందుబాటులో ఉన్న స్థలాన్ని ఆటస్థలంగా మార్చామని, రూ.5 లక్షలతో స్థలాన్ని బాగు చేయించి, వాలీబాల్.. త్రోబాల్.. కోకో గ్రౌండ్ లను సిద్ధం చేయించామని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శారదా హైస్కూల్ విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన ఆటస్థలాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి, విద్యార్థులతో కలిసి సరదాగా వాలీబాల్ ఆడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.
విద్యార్థులకు చదవుతో పాటు... ఆటలపై కూడా ఆసక్తి పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని ప్రత్తిపాటి చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అన్ని వసతులు,



సౌకర్యాలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. భవిష్యత్ లో వారు విద్యార్థిదశలోనే అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునేలా ఏఐ అంశాలపై శిక్షణను కూడా అందించబోతున్నారని ప్రత్తిపాటి తెలియచేశారు. విద్యార్థులు చదువులో రాణించాలంటే.. తప్పకుండా ఆటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్



యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గెరా రాము, వడ్డీని ఏకోశివ, పిల్లి లెనిన్, గట్టుపల్లి మాణిక్యారావు, పిల్లి ధనలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు రత్నా కుమారి, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



**నూతన వధూవరులు అజయ్ చౌదరి - శ్రీలక్ష్మి ను ఆశీర్వదించి న మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .**



విజేత నాదెండ్ల
చిలకలూరిపేట పట్టణంలోని, ప్రత్తిపాటి గార్డెన్స్ నందు జరుగుచున్న నాదెండ్ల గ్రామానికి చెందిన వేములపల్లి రామారావు కుమారుని వివాహానికి హాజరై, ఆ నూతన వధూవరులు అజయ్ చౌదరి - శ్రీలక్ష్మి ను ఆశీర్వదించి వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం విద్యాశాఖ మంత్రివర్యులు నారాలోకేష్ వారి వివాహం సందర్భంగా పంపించిన పట్టువస్త్రాలను నూతన జంటకు అందజేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .

## సీతారామస్వామి దేవస్థాన ఆలయ శంకుస్థాపన మహోత్సవం నికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

విజేత మద్దిరాల
చిలకలూరిపేట నియోజకవర్గం, రూరల్ మండలం, మద్దిరాల గ్రామం నందు గ్రామ కమిటీ మరియు ఆలయ కమిటీ వార్ల ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీ సీతారామస్వామి దేవస్థాన ఆలయ శంకుస్థాపన మహోత్సవం సందర్భంగా వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వినుకొండ పట్టణ పర్యటన కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు





విజేత వినుకొండ
స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు పల్నాడు జిల్లా వినుకొండ పట్టణ పర్యటన కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని హెలిపాడ్ నందు కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ శాసనసభ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జి ఎస్ ఆర్ ఆంజనేయులు , శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ సాదర స్వాగతం పలికారులిహెలిపాడ్ వద్ద నుండి ప్రజా వేదిక సభాస్థలి వరకు ముఖ్యమంత్రి కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనంలో మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ , జి ఎస్ ఆర్ ఆంజనేయులు తో పాటు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా పిలిపించుకొని ఆ వాహనములో ఎక్కించుకొని కొద్దిసేపు ప్రస్తుత రాజకీయాలపై ముచ్చటించుకుంటూ సభా వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంచి ఆలోచనలు ,ఆరోగ్య వంతమైన శరీరం, స్వచ్ఛ మైన వాతావరణం ఇంటిదగ్గర పనిచేసేచోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర గా ,స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చి దిద్దుకుందాం.. అని ప్రతి ఒక్కరూ ప్రతిన పునాలని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## నూతన వధూవరులు విజయ్ కృష్ణ - త్రివేణి లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.



విజేత గోవిందపురం
చిలకలూరిపేట మండలం గోవిందపురం వాస్తవ్యులు బాచినేని శ్రీనివాస రావు కుమారుడి వివాహ వేడుక వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు విజయ్ కృష్ణ – త్రివేణి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్..ఈ కార్యక్రమంలో వారి వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లిబాచినేని రామకోటయ్య , బాచినేని హనుమంతరావు , జవ్వాజి హనుమంతరావు , చాపలమడుగు గోవర్ధన్ , పోలయ్య , పావులూరి చంద్రమౌళి , కోమటినేని వీరాంజనేయులు లి తదితరులున్నారు





# పర్యావరణ రక్షణలో విద్యార్థులే కీలకం

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పురపాలక సంఘం కమిషనర్ ఎం. ఏసుబాబు పిలుపునిచ్చారు. 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ తాడేపల్లిగూడెం' కార్యక్రమంలో భాగంగా స్థానిక పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో నిర్వహించిన "హరిత పాఠశాల అవగాహన సదస్సు" ఘనంగా జరిగింది.
మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది ఒక అలవాటుగా మారాలని, విద్యార్థులు తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. జిల్లా సమన్వ యకర్త రాహుల్ విద్యార్థులతో ముఖాముఖి చర్చలు జరిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే విపత్తులను, పర్యావరణ కాలుష్య నివారణ మార్గాలను దృశ్య రూపకాల (వీడియోలు) ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి, వారిలో ఆలోచనా దృక్పథాన్ని పెంచారు. అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.సదస్సులో ఆరోగ్య విభాగ పర్యవేక్షకులు సోమేశ్వరరావు, ఆరోగ్య కార్యదర్శులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు - మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు.





విజేత. బుట్టాయగూడెం.
బుట్టాయగూడెం ఖలీద్ ఫహద్ మజీద్ నందు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల ముఖ్యోద్దేశమని అన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, మతసామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. అన్ని మతాలు చెప్పేవి ఒక్కటేనని,అందరూ సోదరభావం తో కలిసి ఉండాలన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని బాలరాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మజీద్ అధ్యక్షులు ఇమామ్, ఉపాధ్యక్షులు షేక్ బాజీ, కార్యదర్శి ఆటో బాజీ,మస్తాన్, గౌస్, దావూద్ బేగ్, అమీర్ బెగ్,చిక్కాల దుర్గాప్రసాద్, తాళ్లూరి ప్రసాద్ మరియు తెల్లం చిన్నారావు పాల్గొన్నారు.

## గుంటూరు మార్కెట్ యార్డు (మిర్చి యార్డ్) చైర్మన్ గా కుర్రాఅప్పారావు మరియు పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవనికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్





విజేత గుంటూరు
గుంటూరు మార్కెట్ యార్డు (మిర్చి యార్డ్) చైర్మన్ గా కుర్రాఅప్పారావు మరియు పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం రాత్రి గుంటూరు నగరంలోని చేబ్రోలు హనుమయ్య ప్రాంగణం నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథి మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన కుర్రా అప్పారావు కి వారి కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , అలాగే ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ మన కుర్రా అప్పారావు కి ఒక గొప్ప అవకాశం కల్పించారని, చిన్న వయస్సు లోనే రైతులకు సేవ చేసుకునే ఒక సదావకాశం వచ్చిందని అన్నారు. ఇక్కడకు వచ్చినటువంటి మిర్చి కి ప్రపంచంలోనే గొప్ప డిమాండ్ ఉన్న సంగతి మన అందరికి కూడా తెలుసన్నారు. మరి అటువంటి మిర్చి యార్డును సక్రమంగా నిర్వహించి రైతుల పక్షాన ఉండి రైతు ప్రయోజనాలు కాపాడుతూ రైతుల సంక్షేమం కోసం పనిచేసి ప్రభుత్వానికి,పార్టీ కి మంచి పేరు వచ్చేలా అందరూ కృషిచేయాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి విచ్చేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అన్నారు.

# పట్టణాభివృద్ధి. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ లేదు : ప్రత్తిపాటి

--పట్టణాభివృద్ధి... ప్రధాన సమస్యలపై మున్సిపల్ అధికారులతో ప్రత్తిపాటి సమీక్ష.

--మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్ని త్వరితగతిన పూర్తి చేయండి : ప్రత్తిపాటి.

విజేత చిలకలూరిపేట

పట్టణంలోని పలు అభివృద్ధి పనులతో పాటు.. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శనివారం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, కూటమి నాయకులతో కలిసి మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన సమీక్ష సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని విభాగాల ప్రధానాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణవ్యాప్తంగా ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలని, వేసవి ప్రారంభమయ్యే నాటికి ప్రజలు ఎదుర్కొనే నీటి సమస్యకు అధికారులు ముగింపు పలకాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. అదే విధంగా టిడ్కో గృహాల్లో ఒక్కటి కూడా ఖాళీగా ఉండటానికి వీల్లేదని, ఇళ్ల లబ్ధిదారులు ఎక్కువ అద్దెలు వసూలు చేయకుండా, సరైన వ్యక్తులను గుర్తించి, వారికి మాత్రమే అద్దెకు ఇచ్చేలా అధికారులు చూడాలన్నారు. మార్చినాటికి టిడ్కో గృహ సముదాయంలోని అన్ని పనులు పూర్తికావాలని, పూర్తి ఆక్యుపెన్సీతో ఇళ్లన్నీ కళకళలాడాలని, ఉగాది నాటికి టిడ్కో ఇళ్ల ప్రాంగణంలో సమస్య అనేది లేకుండా చూడాలని ప్రత్తిపాటి ఆదేశించారు.





పట్టణంలోని అన్ని వీధుల్లో పారిశుధ్య సిబ్బంది చెత్త తొలగించాలని, ఎక్కడా ప్రజల నుంచి ఫిర్యాదులు రావడానికి వీల్లేదన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణాన్ని మున్సిపల్ యంత్రాంగం ప్రాధాన్యతాక్రమంలో పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలున్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తోందని, ఉన్నతంతలో నిధులు సర్దుబాటు చేస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పట్టణాభివృద్ధిలో రాజీ లేకుండా వ్యవహరిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ అంశాన్ని మున్సిపల్ సిబ్బంది గమనిస్తూ, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల తీవ్రతను బట్టి.. వాటిని త్వరగా పరష్కరించాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలపై ప్రభుత్వం విధించే పన్నును సగానికి తగ్గిస్తూ తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పట్టణంలోని ఖాళీ స్థలాల యజమానులతో మాట్లాడి, వారినుంచి క్రమం తప్పకుండా పన్నులు రాబట్టాలని, అలానే ఖాళీ స్థలాల్లో వర్షపునీరు చేరకుండా, వ్యర్థాలు వేయకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. సమీక్ష సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, జాలాది సుబ్బారావు, నసీమా, మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీమ్, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాబేలు అక్రమ తరలింపు...

విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :

గుడ్డు చప్పుడు కాకుండా అక్రమంగా తరలిస్తున్న తాబేళ్లను ఏలేశ్వరం అటవీశాఖ అధికారులు వలపన్ని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ తాబేలకు సంబంధించిన అటవీశాఖ అధికారి దుర్గాప్రసాద్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం అర్థరాత్రి తాబేళ్ల అక్రమ తరలింపు ముందస్తు సమాచారం మేరకు కృష్ణవరం టోల్గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేయగా గోనిసంచెలతో తాబేళ్లను నింపి వ్యానులో తరలిస్తుండగా అధికారులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంచులతో నిండిన తాబేళ్లను అక్రమ తరలింపుకు పాల్పడ్డ ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై యానిమల్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారి జాన్సన్ మాట్లాడుతూ వన్యప్రాణులను తరలించడం చట్టరీత్యా నేరమని



యానిమల్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసు నమోదు అయితే అలాంటివారికి సుమారు ఏడు సంవత్సరాల కఠిన కార్యదర్శి పడుతుంది అన్నారు.అనంతరం స్వాధీనం చేసుకున్న తాబేళ్లను ఏలేరు ప్రాజెక్టులోకి విడుదల చేశారు.

# వైసిపి ఎమ్మెల్సీ అనంతభాబు ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

- అనంత బాబు భార్యను తక్షణమే అరెస్టు చేయాలి- సమతసైనిక్.దళ్ .రంగయ్య



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 21

రాష్ట్రంలో సంచలనం రేపిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన కేసులో ఖా2 ముద్దాయిగా అనంతబాబు భార్యను సిబిఐ చేర్చడం ఎన్నో రోజులుగా వ్యవస్థలను మేనేజ్ చేస్తూ బాధితులకు న్యాయం జరగకుండా సమయపాలన చేస్తున్న అనంతబాబు కుటుంబానికి సిబిఐ షాక్ ఇచ్చింది. ఎమ్మెల్సీ అనంత బాబు తో పాటు ఆయన భార్యను కూడా ఖా2 ముద్దాయిగా చేర్చి చార్జిషీటును కోర్టులో దాఖలు చేసింది. దళితుల సామాజిక న్యాయం కోసం ఈ కేసును కూటమి ప్రభుత్వం ఛాలెంజ్గా తీసుకోవడం పట్ల దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇప్పటికే అనంత బాబు భార్య పరారీలో ఉన్న ముందస్తు బెయిల్ కి అప్లై చేసుకున్న చట్టం నుండి తప్పించుకోలేరు అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య హెచ్చరించారు. గతం వైసీపీ ప్రభుత్వం లో విజయవాడ కేంద్రం గా సుబ్రహ్మణ్యం కుటుంబం కి అండగా భారీ ఎత్తున ఉద్యమం నడిపిన సమతా సైనికులపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన సుబ్రహ్మణ్యం కుటుంబం కి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉన్నాంఅనితెలిపారు.అనంతబాబు లాంటి రౌడీషీటర్లను వెంటబెట్టుకుని తిరిగి వైసీపీ అధినేత వై యస్ జగన్మోహన్.రెడ్డిదళితులనుఅణిచివేయాలని చూస్తే దళితులే వైసీపీ పార్టీ ని ప్రతిపక్షం లేకుండా అనిచివేశారని ఇప్పటికైనా దళితులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎమ్మెల్సీ అనంతబాబును పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ఇక వైసిపి పార్టీ రాష్ట్రంలో కనుమరుగైనట్టేనని సమతా సైనికులు రంగయ్య హెచ్చరించారు.సుబ్రహ్మణ్యం కుటుంబానికి కూటమి ప్రభుత్వంలో తప్పక న్యాయం జరుగుతుందని రంగయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో సమతా సైనికులు పాల్గొన్నారు.



# సహకార సంఘు ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ నిరవధిక సమ్మె పట్నంలో నిరసన ర్యాలీ.



రేపల్లె

సహకార సంఘు ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో రేపల్లె జి డి సి సి బ్యాంకు వద్ద ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరవధిక సమ్మె నిర్వహించారు జి డి సి సి బ్యాంకు వద్ద నుండి ప్రకాశం రోడ్డు మీదుగా నెహ్రూ ఎన్టీఆర్ సర్కిల్ వరకు ప్లే కార్డులు పట్టుకొని నినాదాలు ఇస్తూ పెద్ద ఎత్తున ఉద్యోగులు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు జీవో నెంబర్ 36ను వెంటనే అమలుపరిచి 2019 2024 సంవత్సరాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వేతన సవరణ చేయాలని అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉద్యోగులకు చెల్లించే గ్రాడ్యు టీ సీలింగ్ 2 లక్షల రూపాయల వరకు మాత్రమే చెల్లిస్తున్నారు దానిని చట్ట ప్రకారం చెల్లింపులు చేయాలని సహకార సంఘంలో పనిచేసే ఉద్యోగులకు కూడా

62 సంవత్సరాలు రిటైర్మెంట్ వయసు అమలు చేయాలని 5 లక్షల రూపాయలు ఆరోగ్య భీమా కల్పించాలని ఉద్యోగి సర్వీసులో ఉండి మరణిస్తే ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు టర్మ్ ఇన్సూరెన్స్ కల్పించి ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు సహకార సంఘ ఉద్యోగులు తమ సమస్యల సాధనకై పెద్ద ఎత్తున ఉద్యమించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు గుంటూరు జిల్లా అధ్యక్షులు కొండవీటి చిన్నారావు కోశాధికారి షేక్ మహబూబ్ బాషా బాపట్ల జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ కోశాధికారి బొర్రా శ్రీనివాసరావు సభ్యులు వేములపల్లి శ్రీనివాసరావు రాజా తదితర సహకార సంఘాల ఉద్యోగులు సిబ్బంది నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

రేపల్లె

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా రేపల్లె పట్టణంలోని రసాలయ కళా సమితి రామకృష్ణ విద్యా నిలయము సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ విద్యా నిలయం నందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమానికి మల్లెల రామచంద్ర రావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా కళా సమితి కార్యదర్శి కోడె గౌరీ శంకర్ మాట్లాడుతూ మాతృభాష గొప్పతనాన్ని విశిష్టతను గురించి వివరించారు మాతృభూమిని మాతృమూర్తిని మాతృభాషను ఎన్నటికీ మరువరాదన్నారు దేశభాషలందు తెలుగు



లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని తెలుగుకు ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ అని నానుడి ఉందని ఆయన అన్నారు కోడె సరోజినీ దేవి జ్ఞాపకార్థం రామకృష్ణ విద్యా నిలయం అభివృద్ధికి 5000 రూపాయలు సంస్థ అధ్యక్ష కార్యదర్శులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి అన్నవరపు శ్రీనివాసరావు ప్రసన్నాంజనేయులు రవి బాబు హెడ్ మాస్టర్ రమాదేవి రసాలయ కళా సమితి ప్రతినిధులు కే నటరాజ్ వై బుచ్చిరావు కే జగన్ మోహన్ రావు కే రాంబాబు వి మస్తాన్ రావు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- స్వచ్ఛ రథాలను పంపిణీ చేసిన కావలి ఎమ్మెల్యే



కావలి,

పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. దగదర్తి, బోగోలు మండలాలకు మంజూరు అయిన 34 స్వచ్ఛ రథాలను ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా బోగోలు, దగదర్తి మండలాల్లోని వివిధ గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ రథాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. స్వయంగా రిక్షాను నడిపి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో బోగోలు ఎంపీడివో సుబ్రహ్మణ్యం, దగదర్తి ఎంపీడివో వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు మాలేపాటి నాగేశ్వరరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు